## కలికి తురాయి

5వ పేజీ తరువాయి

ఛైర్మన్ పదవిని తన అనుచరులకు ఇప్పించేందుకు కూడా ఆయన ప్రయత్ని స్తున్నారు. ఎన్నికల ముందు వరకు, ఎన్నికల వేళ మాగుంట వారితో అంటీ ముట్టనట్టు వ్యవహరించి, బెట్టు చేసిన 'కలికి' ప్రస్తుతం మాగుంటతో పూసుకుని తిరగడం అందరినీ ఆశ్చర్యంలో ముంచె త్తింది. ఎన్నికల తర్వాత మొదటి సారిగా కావలికి విచ్చేసిన ఎమ్పీ శ్రీనివాసులు రెడ్డి, ఎమ్మెల్యే పార్వతమ్మలతో పాటుగా 'కలికి' కూడా నియోజక వర్గంలో పర్య టించారు. కొత్త ఎమ్మెల్యే కంటే 'కలికి' హడావుడి ప్రతి గ్రామంలో కన్పడింది. చాలా కాలం తర్వాత 'కలికి' ఇంట్లో నుంచి బయటకు వచ్చి గ్రామాల్లో తిరగ డంతో పాటుగా, అందరినీ పేరు పేరునా పలకరించారు. తద్వారా గ్రామాలలో తనకు యింకా పట్టు వుందని 'మాగుంట' వారికి పరోక్షంగా చెప్పే ప్రయత్నం చేశారు. తనకు రాష్ట్ర స్థాయి పదవి వచ్చేందుకు 'మాగుంట' వారి సహకారం కూడా అవసరమని యానాదిరెడ్డి గుర్తిం చారు. ఈ ఆలోచనలు అన్నీ అమలు జరిగితే ఆయనకు తిరిగి పూర్వవైభవం వచ్చినట్లేనని భావిస్తున్నారు. ఇదే కనుక జరిగితే తమకు ఇబ్బందులు తప్పవని 'కలికి'ని వీడిన వారు భయపడుతున్నారు. ఏది ఏమైనా కావలిలో 'కలికి'కి లభించే పదవిపై జోరుగా ఊహాగానాలు జరుగు తున్నాయి.

### ప్రైవేటు బస్సులంటే పోలీసులకెంత ప్రేమ!

ప్రైవేటు ట్రావెల్ బస్సులంటే కావలి పోలీసులకు ఎంతో ప్రేమ. ప్రైవేటు బస్సుల యజమానులు, పోలీ సుల మధ్య కుదిరిన అక్రమ బంధమే దీనికి కారణమనవచ్చు. కావలి పట్టణం లోని ట్రాఫిక్ వ్యవస్థ సక్రమంగా లేక పోవడంతో పట్టణంలో వాహనాలు ఎక్కడ పడితే అక్కడ ఆపేస్తుంటారు. ఇదే అదనుగా భావించిన పోలీసులు మామూళ్లు వసూలు చేసుకుంటూ హడా వుడి సృష్టిస్తుంటారు. అయితే ప్రైవేటు ట్రావెల్ బస్సులంటే పోలీసులు ప్రత్యేక మైన అభిమానం చూపుతారు. రిక్షాలు, కార్లు వంటి వాహనాలు సైతం రోడ్డు మార్జిన్‌లో ఆపితే వెంటనే తీయమని దబాయిస్తారు. అందులో బిజీగా వుండే ఆర్టీసి బస్టాండ్ వద్ద ఎవరిని వాహనం ఆపనివ్వరు. అటువంటిది కావలి నుంచి బయలు దేరేవి, నెల్లూరు నుంచి వచ్చే ప్రైవేటు ట్రావెల్ బస్సులు ఆర్టీసి బస్టాం డుకు ఎదురుగా గల రోడ్డు మార్జిన్‌లో గంటల తరబడి ఆపినా పట్టించుకోరు. దీనితో పాదచారులు, టూవీలర్స్ ఆ ప్రాంతంలో రోడ్డు మార్జిన్ దిగే వీలు లేక రోడ్డు మీదా ఆపుకోవడం వల్ల ప్రమాదాలు జరుగుతున్నాయి. రోజుకి 10 బస్సులు పైనే సాయంత్రం 7 నుంచి రాత్రి పది గంటల వరకు ఆపుతూ బస్సుకు పాతిక రూపాయలు ముట్టచెప్పడంతో ట్రాఫిక్ పోలీసులు నోరు మెదపడం లేదు. ఇదే విధంగా ఉదయగిరి బ్రిడ్జి వద్ద అక్రమంగా వ్యాన్లు ఆపినా పట్టించుకోరు. ఓవర్ లోడుతో ఆటోలు వెళుతున్నా పట్టించుకోకుండా ప్రతి ఆటో డ్రైవరు నుంచి రోజు ట్రాఫిక్ పోలీసులు 5రూపాయలు చొప్పున వసూలు చేస్తారు. పట్టణంలో సుమారు వెయ్యి ఆటోలున్నాయి. అంటే 5వేల రూపాయలు దర్జాగా ప్రతినిత్యం ట్రాఫిక్ పోలీసులు పంచుకొంటారు. ఎస్పీ దృష్టి సారించి అక్రమాలకు అడ్డుకట్ట వేసి ప్రైవేటు బస్సులకు ప్రత్యేకంగా ఒక స్టాండ్‌లో ఆపుకునే ఏర్పాటు చేయాలని పట్టణ ప్రజలు కోరుతున్నారు.

## అయ్యోర్లు

5వ పేజీ తరువాయి

వివాదాస్పదంగా వుందని ఎంఇఓకి ఒక ఉపాధ్యాయుడు తెలిపినా ఎంఇఓ సకా లంలో స్పందించక పోవడంతో వివాదం శృతిమించింది. ఈ వ్యవహారంలో ఎంఇఓ, యుటిఎఫ్‌కు అనుకూలంగా వ్యవహరి స్తున్నారని ఎపిటిఎఫ్ ఆరోపిస్తుంది. ఆరో పణలు ఎలా వున్నా ఎంఇఓగా తన బాధ్యతలు సక్రమంగా నిర్వర్తించలేక పోవడం వల్లనే ఉపాధ్యాయ సంఘాలు ఆయనపై స్వారీ చేస్తున్నాయి. స్కూళ్లకు ఎగ్గొట్టేవారు, నిధులు దుర్వినియోగం చేసినవాళ్లు, మధ్యాహ్న భోజన పథకం బియ్యం అమ్ముకొనే రకరకాల ఉపాధ్యా యులు ఈ మండలంలో వున్నారు. వీరి గూర్చి ఎంఇఓతో సహా అందరికి తెలిసి అయినా చర్యలు తీసుకోవడంలో విఫలం కావడంతో వివాదాలు చోటు చేసుకొంటున్నాయి. పాఠశాలకు వెళ్ల కుండా లీవ్ పెట్టకుండా సర్దుబాటు చేసుకునే ఉపాధ్యాయులున్నారు. విభేదా లున్నచోట శెలవు పెట్టిన పక్షంలో గందర గోళాలు జరుగుతున్నాయి. గత సంవ త్సరం పదవ తరగతి పరీక్షలలో చీఫ్‌గా వ్యవహరించిన ప్రస్తుత ఎంఇఓపై ఆరోప ణలు రావడంతో జిల్లా విద్యాశాఖాధికార్లు మధ్యలోనే రిలీవ్ చేశారు. వివాదాస్ప దమైన వ్యక్తిని ఎంఇఓగా కొనసాగించడం వల్ల వివాదాలు ఏర్పడుతున్నాయి. తక్ష ణం ఆయన్ను తొలగించి నిష్పాక్షికంగా వ్యవహరించే అధికారిని నియమించాలని పలువురు ఉపాధ్యాయులు కోరుతున్నారు.

ప్రజల కోరిక మేరకు
శని, ఆదివారం మాత్రమే!
ఈ ఆఖరి అవకాశం - చేజార్చుకోకండి !
ప్రతి రోజు 2 ఆటలు
మొదటి ఆట : సా॥ 4 గం॥ లకు , రెండవ ఆట రా॥ 7 గం॥లకు
నెల్లూరు పరిపాలక వర్గము, మీడియా మరియు కళాభిమానులు చూపిన అద్భుతమైన సహకారమునకు ఆదరాభిమానాలకు మా హృదయపూర్వక కృతజ్ఞతలు. . . .
స్థలం : కస్తూరిభా కళాక్షేత్రం
టిక్కెట్లు : రూ॥ 50/-,100/-, 150/-, 200/-, 250/- మాత్రమే
అడ్వాన్స్ బుకింగ్ : ఉ॥ 9 గం॥ ల నుండి కస్తూరిభా కళాక్షేత్రం, నెల్లూరు
మీరు ఎన్నడూ చూడనటువంటి గొప్ప ఇంద్రజాల ప్రదర్శన
నేడే దర్శించండి...
సీతాకోక చిలుకలాగ ఎగిరే మాంత్రికుడు

జాదూగర్ ఆనంద్
- ఆయన వర్ణరంజిత మాయలోకం
మీ ప్రేమను, ఆదరాభిమానాలను మేమెన్నడు మరువలేము!

# ఉత్తరక్రియలు 26-08-2004

(గురువారం)



శ్రీ వేమిరెడ్డి సుందరరామిరెడ్డి గారు
శ్రీ ఆంజనేయ బస్ సర్వీస్ ఓనర్
నరసింహాపురం

మా ఇంటి దీపం, నిరంతరం మా హృదయాలలో వెలిగే జ్యోతి, మా అభివృద్ధికి కారకులు, అనురాగంతో మమ్మల్ని తన గుండెలలో దాచుకున్న ప్రేమ మయుడు

## శ్రీ వేమిరెడ్డి సుందరరామిరెడ్డి గారు

12.08.2004 తేది గురువారం పరమపదించారు. వారి పవిత్రాత్మకు చిరశాంతిని కలుగజేయమని భగవంతుని ప్రార్థిస్తున్నాము.

**కుమారులు - కోడళ్లు**

Late. వేమిరెడ్డి ఆంజనేయరెడ్డి - అరుణమ్మ, శేషమ్మ
వేమిరెడ్డి ఆనందరెడ్డి - ఉషారాణి
వేమిరెడ్డి అశోక్‌రెడ్డి - కౌసల్యమ్మ, సుగుణమ్మ
వేమిరెడ్డి హంసకుమార్‌రెడ్డి - లక్ష్మీకాంతమ్మ

**కుమార్తెలు - అల్లుళ్లు**

పులిమి అజంతమ్మ - వెంకటరమణారెడ్డి
పల్లంరెడ్డి ఆనందసుధ - సుధాకర్‌రెడ్డి
మేనల్లుడు : గూడూరు రమణారెడ్డి - మస్తానమ్మ

**మనుమళ్లు**

అయ్యపురెడ్డి - శాంతి
ఆదినారాయణరెడ్డి - పద్మ
అరవిందరెడ్డి (చిన్ని)
హనుమాన్ ధీరజ్
హరికృష్ణారెడ్డి
హరిశివ
రవికుమార్ - సునీత
శేషురెడ్డి - లీన

**మనుమరాళ్లు**

అమూల్య
అనూరాధ - అరవిందరెడ్డి (బాల్జి)
ఆషారాణి - విష్ణుకిరణ్‌రెడ్డి
అంజని
ఆదిత్య
హరిచందన - హరికృష్ణారెడ్డి
హరిత - సుధాకరరెడ్డి
కవిత - శ్రీధర్‌రెడ్డి
సులక్షణ - మహేష్‌రెడ్డి

పెద్దకర్మ : 26-08-2004 నెల్లూరు రూరల్ మండలం, నరసింహాపురంలోని మా స్వగృహము నందు జరుగును. కావున తెలియజేయడమైనది

Edited, Printed and Published by N. Dolendra Prasad, Ph: 091-861-2327354, Offset Printing at Zaminryot Press, Nellore.